క్లుప్తంగా

శ్రీకృష్ణ మందిర వార్షికోత్సవం



పెదపారుపూడి: ప్రతి ఒక్కరూ భక్తి భావన కలిగి ఉండాలని ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ అన్నారు. పెదపారుపూడిలోని శ్రీకృష్ణ మందిరం ప్రథమ వారికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్, వైఎస్సార్ సీపీ పార్టీ జిల్లా యవజన విభాగం అధ్యక్షులు మెరుగుమాల కాళీలు ప్రత్యేక పూజలు చేశారు. అన్న సమారధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ గోగం సురేష్, ఎస్‌ఐ పల్లా నాగకళ్యాణి, నాయకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు ఆసరా చెక్కుల పంపిణీ

పామర్రు: మండల పరిధిలోని డ్వాక్రా సంఘాల సభ్యులకు వైఎస్సార్ ఆసరా పథకం పంపిణీ కార్యక్రమం సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్నట్లు ఐకేపీ ఏపీఎం సీహెచ్ తిరుపతయ్య ఆదివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని అర్హత ఉన్న సంఘ సభ్యులకు ఆసరా అందిస్తారన్నారు. పామర్రు ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ పాల్గొని ఆసరా చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. మండల పరిధిలోని అన్నిశాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, డ్వాక్రా సంఘాల సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అమ్మవారికి పొంగళ్ల సమర్పణ



గుడ్లవల్లేరు: శ్రీ కొండలమ్మ అమ్మవారిని ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అమ్మవారికి మహిళా భక్తులు పాల పొంగళ్లను సమర్పించారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈఓ సురేష్, చైర్మన్ శేషం గోపి ఏర్పాట్లు చేశారు.

ఘనంగా వార్షికోత్సవం



గుడివాడటౌన్: స్థానిక రవీంద్రభారతి స్కూల్ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో విజేతలకు, పరీక్షల్లో ప్రథమస్థానం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. స్కూల్ ప్రిన్సిపల్ ప్రియాంక, డీన్ శ్రీకాంత్, ఏజీఎం కేశవరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీస్తు మార్గంలో పయనించాలి

ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



పామర్రు: క్రీస్తు మార్గం అనుసరణీయమని ప్రతి ఒక్కరూ ఆమార్గంలో పయనించాలని పామర్రు ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ అన్నారు. స్థానిక ఆర్‌సీఎం చర్చిలో ఆదివారం జరిగిన ఆరాధన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభువైన ఏసుక్రీస్తు సూచించిన దయ, క్షమ, శాంతి, గుణాలను ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని అన్నారు. అప్పుడే సమాజం శాంతియుతంగా మారుతుందని తెలిపారు. ఈర్ష్యా ద్వేషాలను పక్కన బెట్టి తన వలే తన తోటి వారిని ప్రేమించాలనే బోధనలను అందరూ ఆచరించాలని అన్నారు. చర్చిలో మహాస్తుతి ఆరాధన జరిగింది. గుడ్ ఫ్రైడే విశిష్టత గురించి తెలియజేసి, ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అసీస్సీ హైస్కూల్ హెచ్‌ఎం సిస్టర్ సునీ చాకోని ఎమ్మెల్యే పరామర్శించారు. ఎంపీపీ డి.అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీలు ఏ శ్రీనివాసరావు, ఏ రమాదేవి, ఎంపీటీసీ టీ శ్రీనివాసరావు, పి.రత్నకుమారి, వార్డు మెంబరు ఆరేపల్లి శ్రీహరి, ఆర్‌సీఎం చర్చి ఫాదర్ ఎం.ఫ్రాంసిస్, తదితర క్రీస్తు విశ్వాసులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా అంకమ్మ తల్లి సంబరాలు

తోట్లవల్లూరు: గరికపర్రులో వీరంకి వారి అంకమ్మతల్లి సంబరాలు వైభవోపేతంగా ముగిశాయి. రోండో రోజైన ఆదివారం అమ్మవారికి మొక్కుబడుల చెల్లింపు కార్యక్రమాలు జరిగాయి. తెలుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాలలో నివశిస్తున్న వీరంకి వంశీకులు పెద్ద ఎత్తున అంకమ్మతల్లిని దర్శించుకుని పూజలు చేసి,మొక్కులు చెల్లించుకున్నారు. భారీ అన్నసమారాధన జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ వీరంకి వెంకటేష్ గౌడ్, కమిటీ ప్రతినిధులు వీరంకి మల్లికార్జునరావు, వీరంకి గురుమూర్తి, వీరంకి చంద్రశేఖర్‌రావు, నాగబాబు, పరశురాం, రమేష్, రాజారావు పర్యవేక్షించారు.

సమస్యలపై అధికారులు దృష్టి సారించాలి

కై కలూరు (కలిదిండి): గ్రామాల్లో తక్షణం పరిష్కారించాల్సిన సమస్యలపై అధికారులు దృష్టి సారించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. పోతుమర్రు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ముందుగా అభయ ఆంజనేయ స్వామిని దర్శించుకుని, అనంతరం అల్లూరి సీతారామరాజు విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందించారు. ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, జెడ్పీటీసీ బొర్రా సత్యవతి, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, ఏలూరు జిల్లా వైఎస్సార్ సీపీ సేవాదళ్ అధ్యక్షులు బలే నాగరాజు, వైస్ ఎంపీపీలు కనకదుర్గారాణి, నాగలక్ష్మి, సర్పంచ్ గొర్ల వరలక్ష్మి, వైఎస్సార్ సీపీ అధ్యక్షులు తిరుమాని రమేష్, సర్పంచ్‌లు,ఎంపీటీసీ సభ్యులు, పీఏసీఎస్ అధ్యక్షులు,సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



పోతుమర్రు గ్రామంలో లబ్ధిదారుడితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డీఎన్నార్

భవన నిర్మాణాలు త్వరగా పూర్తిచేయండి

కై కలూరు : మండలంలోని పందిరిపల్లిగూడెం రామాలయం వద్ద గ్రామాభివృద్ధి పనులపై అధికారులు, గ్రామపెద్దలతో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామంలో రూ.40 లక్షలతో గ్రామ సచివాలయం, రూ.26 లక్షలతో కమ్యూనిటీ హాలు, గడప గడపకు మన ప్రభుత్వంలో కేటాయించిన రూ.20 లక్షలతో పనులు, జలజీవన్ మిషన్ ద్వారా రూ.28 లక్షలతో పైప్‌లైన్, మైక్రోవాటర్ ఫిల్టర్ల నిర్మాణం వంటి పనులకు నిధులు మంజూరయ్యాయన్నారు. గ్రామ పెద్దలందరూ సహకరించి అభివృద్ధి పనులు పూర్తి చేసుకోవాలన్నారు. సర్పంచ్ బలే వెంకటరమణ, ఎంపీటీసీ నరేష్, పీఆర్ డీఈఈ సురేష్ బాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగబాబు, ఉప సర్పంచ్ మేడిశెట్టి మహేష్, నాయకులు బలే సముద్రుడు,కార్యదర్శి వెంకటేశ్వరరావు, వీఆర్వో బసవరత్నం హాజరయ్యారు.

రామాలయం శిఖర ప్రతిష్ట

కై కలూరు: ఆటపాక కోదండ రామాలయం శిఖర ప్రతిష్ట కార్యక్రమం ఆదివారం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ హాజరయ్యారు.ప్రత్యేక పూజలు చేశారు. అన్నసమారాధన నిర్వహించారు. ఎంపీపీ అడివి కృష్ణ, రాజు గుర్రాజు, బుజ్జి, రాము, కన్నా బాబు, పెద్దిరాజు, మల్లిఖార్జునరావు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

అవినీతి ఆరోపణల్లో వాస్తవం లేదు

- గంగానమ్మ అమ్మవారికి గుడి కట్టేందుకే విగ్రహాన్ని వెలికితీశాం
- ఎంపీపీ దాసరి అశోక్ కుమార్, అడ్డాడ సర్పంచ్ పామర్తి త్రినేత్రి



మాట్లాడుతున్న ఎంపీపీ దాసరి అశోక్ కుమార్, అడ్డాడ సర్పంచ్ పామర్తి త్రినేత్రి

పామర్రు: గ్రామాల్లో చెరువులు తవ్వితే తమకు మామూలు ఇవ్వాలంటూ టీడీపీ నాయకులు డిమాండ్ చేశారని, ఇవ్వకపోవంటంతోనే తమపై అవినీతి ఆరోపణలు చేస్తున్నారని అడ్డాడ గ్రామ సర్పంచ్ పామర్తి త్రినేత్రి ఆరోపించారు. టీడీపీ నేతలు చేసిన ఆరోపణలను ఆమె తీవ్రంగా ఖండించారు. మండల పరిధిలోని పసుమర్రు గ్రామంలో ఆదివారం ఆమె మాట్లాడారు. టీడీపీ పామర్రు ఇన్‌ఛార్జి వర్ల కుమార్ రాజాను కొంత మంది టీడీపీ చెంచాలు అడ్డాడ గ్రామం తీసుకొచ్చారని, ఆయనకు వివరాలు ఏమీ తెలియకుండా గంగానమ్మ అమ్మవారి విగ్రహం చెరువు నుంచి తీసి బయట పడవేశారని అనటంలో ఏమాత్రం వాస్తవం లేదన్నారు. చెరువు మట్టిలో పూడుకుపోయిన గంగానమ్మ అమ్మవారి విగ్రహాన్ని బయటకు తీసి గుడి కట్టాలనే ఉద్దేశంతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించి తదుపరి చెరువు గట్టుపైన పెట్టామన్నారు. దీనిని వక్రీకరించి అమ్మవారిని తొలగించామని మాపై లేని పోని ఆరోపణలు చేయటం మంచిది కాదని అన్నారు. గుడి నిర్మాణానికి దాతలు ముందుకు వస్తున్నారని, గుడిని నిర్మించి తీరుతామన్నారు. జగనన్న కాలనీలకు, సచివాలయాల మెరక పనులకు, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో రోడ్ల అభివృద్ధికి మట్టిని తోలుతున్నామని చెప్పారు. ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్‌పై బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్నారని, అవి మానుకుంటే మంచిదని హెచ్చరించారు. బీసీ సర్పంచ్‌లను హేళనగా మాట్లాడటం సమంజసం కాదని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్ కుమార్ అన్నారు. పచ్చని పల్లెల్లో కులాల కుంపటి పెడుతున్నారన్నారు. గతంలో వర్ల రామయ్య పామర్రు ఇన్‌చార్జిగా చెరువులు తవ్విన చోటల్లా లక్షలాది రూపాయలు వసూలు చేసిన సంప్రదాయం టీడీపీలోనే ఉందని, దీనిని కొనసాగించే విధంగా కుమార్ రాజా ఎక్కడ మట్టి తవ్వితే అక్కడకు వెళ్లి డబ్బులు దండుకునేందుకు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. విషయాలను పూర్తిగా తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, పార్టీనాయకులు పామర్తి వెంకటేష్, కూసం పెద వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలన దేశానికే ఆదర్శం

- పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్
- పసుమర్రులో గడప గడపకు మన ప్రభుత్వం



పసుమర్రులో వృద్ధురాలికి అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

పసుమర్రు(పామర్రు): సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని పామర్రు ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ అన్నారు. పామర్రు మండలం పసుమర్రు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం పేద ప్రజల కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ప్రతి ఇంటికీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల బుక్‌లెట్లను అందించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన నవరత్న పథకాలలో ప్రతి ఇంటికీ ఏదో ఒక లబ్ధి చేకూరుతోందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను నాడు–నేడు పథకంలో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. స్థానికులు వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో సీసీ రోడ్లు, విద్యుత్ దీపాలను సక్రమంగా వెలిగేలా చర్యలు తీసుకోవాలని, గృహాలు మంజూరు చేయాలని కోరారు. ఈ విషయమై ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీలు తాడిశెట్టి శ్రీనివాసరావు, పీ రత్నకుమారి, అశోక్‌కుమార్, పార్టీనాయకులు పెయ్యల రాజు, బి.అప్పిరెడ్డి, ఏ శ్రీహరి, కొణతం శ్రీనివాసరావు, శామియ్యేలు, జుఝవరపు చిన్ని, వెంకటేశ్వరరావు, జె.జ్యోతి, ఎంపీడీవో వై.రామకృష్ణ, సచివాలయ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీని జయప్రదం చేయండి

మండవల్లి: ఏప్రిల్ 5వ తేదీన జరిగే కార్మిక – కర్షక పోరాట ప్రదర్శనలో పాల్గొనాలని ఆదివారం ఒక ప్రకటనలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు లింగరాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు, కౌలు రైతులు, ప్రజల సమస్యలను మరింత జటిలం చేస్తోందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు లింగరాజు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సీహెచ్ శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి పి రామకృష్ణ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, కలిదిండి మండల కార్యదర్శి మహంకాళి పేర్కొన్నారు.

వైభవంగా శాంతి కల్యాణం



ముదినేపల్లి రూరల్ : ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం – చేవూరుపాలెం సెంటర్లోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి శాంతి కల్యాణం ఆదివారం వైభవంగా జరిగింది. స్వామివారి జన్మనక్షత్రమైన కృత్తికా నక్షత్రం సందర్భంగా ఈ కల్యాణాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు తోలేటి వీరభద్ర శర్మ ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ఆలయ ప్రాంగణంలోని వేదికపై ఉంచి మంగళవాయిద్యాల మధ్య కల్యాణ తంతు నిర్వహించారు. ఈ కల్యాణంలో పలువురు దంపతులు పాల్గొని పూజలు చేశారు. చైర్మన్ కౌంతి నాగరాజు, సహాయ కమిషనర్ నేల సంధ్య, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఆలయంలోని హుండీలను సోమవారం ఉదయం లెక్కిస్తామని చైర్మన్, సహాయ కమిషనర్ తెలిపారు. దేవదాయశాఖ డివిజన్ అధికారి సమక్షంలో వివిధ ఆలయాల మేనేజర్లు, సిబ్బంది కానుకల లెక్కింపులో పాల్గొంటారన్నారు. ఆలయంలోని వివిధ అంశాలకు సంబంధించి లైసెన్సు హక్కులకు సోమవారం మధ్యాహ్నం బహిరంగ వేలం నిర్వహిస్తామన్నారు.

అంబేడ్కర్ భవన్ నిర్మాణం పూర్తి చేస్తాం

గుడివాడటౌన్: అసంపూర్తిగా ఉన్న అంబేడ్కర్ భవన నిర్మాణం పూర్తి చేస్తామని ఆదిమాంధ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు పొంగులేటి జయరాజు అన్నారు. స్థానిక రాజేంద్రనగర్‌లోని అంబేడ్కర్ భవన్‌లో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే 90 శాతం పైబడి నిర్మాణం పూర్తయిందని మిగిలిన కొద్ది నిర్మాణాన్ని పూర్తిచెయ్యాలని సర్వసభ్య సమావేశం తీర్మానం చేసిందన్నారు. నిర్మాణం పనులకు ఏప్రిల్ మొదటి వారం నుంచి అంబేడ్కర్ అభిమానుల వద్ద విరాళాలు సేకరిస్తామన్నారు. తొలుత అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తామన్నారు. అనంతరం నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిమాంధ్ర సంఘం కోశాధికారి నీలం ప్రభాకరరావు, గుడివాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు గంటా రమేష్ మనోహర్, సంయుక్త కార్యదర్శి దోనె కోటిబాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆదిమాంధ్ర సంఘం నాయకులు

నైతిక విలువలతో విద్య అభ్యసించాలి

ఏపీ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్



విజేతలకు బహుమతులను అందిస్తున్న చైర్మన్ హేమచంద్రారెడ్డి

గుడ్లవల్లేరు: నైతిక విలువలతో విద్యను అభ్యసించాలని ఏపీ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ డాక్టర్ కె.హేమచంద్రారెడ్డి అన్నారు. శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీ 25వ వార్షికోత్సవం శనివారం రాత్రి నిర్వహించారు. సభకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసిన హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ మనిషి విజయం దిశగా అడుగులు వేసేటపుడు అవరోధాలు ఎదురవుతాయని చెప్పారు. వాటిని అధిగమించిన నాడే విజయం సొంతమవుతుందన్నారు. 2015 నుంచి 2018 విద్యా సంవత్సరాలకు ఉత్తమ విద్యార్థి కేటగిరిలో వరుసగా ఇంకొల్లు ప్రియాంక, తలుపుల రవితేజ, ఉదత్తు మానస, తూరగ కృష్ణ కౌశిక్‌కు బంగారు పతకాలతో పాటు రూ.10 వేల చొప్పున నగదు బహుమతులను జీఈసీ వ్యవస్థాపకుడు దివంగత వల్లూరుపల్లి వెంకట రామ శేషాద్రిరావు పేరిట హేమచంద్రారెడ్డి చేతుల మీదుగా అందించారు. డాక్టరేట్లు పొందిన 17మంది అధ్యాపకులకు రూ.25 వేల చొప్పున నగదు బహుమతులను అందించి సత్కరించారు. తొలుత క్రీడా, సాంస్కృతిక పోటీల్లో విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. కాలేజీ కార్యదర్శి వల్లూరుపల్లి సత్యనారాయణ, సహ కార్యదర్శి వల్లూరుపల్లి రామకృష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ప్రసాద్, సలహాదారు డాక్టర్ పి.రవీంద్రబాబు, డైరెక్టర్ డాక్టర్ బి.కరుణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కలుపు మొక్కల తొలగింపు

తోట్లవల్లూరు: జాతీయసేవా పథకంలో భాగంగా బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థుల సేవా కార్యక్రమాలు మండలంలోని దేవరపల్లిలో ఉత్సాహంగా సాగుతున్నాయి. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జ్యోతి, డాక్టర్ ఉషారాణి పర్యవేక్షణలో గ్రామంలోని పలు రహదారుల వెంట వయ్యారిభామ కలుపుమొక్కల తొలగింపు కార్యక్రమాలను ఆదివారం విద్యార్థులు నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి వయ్యారిభామతో వచ్చే దుష్ప్రభావాలు, ఆరోగ్య సమస్యలపై అవగాహన కలిగించారు. కళాశాల ఆచార్యులు డాక్టర్ అపర్ణ, డాక్టర్ సువర్ణలత పాల్గొన్నారు.



దేవరపల్లిలో సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు

ఘనంగా నెల సంబరాలు

పామర్రు: శ్రీ గంగానమ్మ తల్లి జాతర పూర్తి అయి నెల రోజులు కావడంతో ఆదివారం ఘనంగా అమ్మవారికి నెల సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారిని 108 జల బిందెలతో జలాభిషేకాలుచేసి అనంతరం పసుపు కుంకుమలతో, నూతన వస్త్రాలతో అమ్మవారిని అలంకరించారు. ప్రత్యేకంగా అమ్మవారికి పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పాల పొంగళ్లు సమర్పించారు. మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తులు అందరికీ పాయసాన్ని ప్రసాదంగా సమర్పించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు బొమ్మారెడ్డి వెంకట రామిరెడ్డి, సభ్యులు నందిపాటి బాలసుబ్రమణ్యేశ్వరరెడ్డి, డి.బాలవెంకటేశ్వరెడ్డి, బి. మనోహర్‌రెడ్డి, బి.శ్రీనివాసరెడ్డి, బి.రాజేష్‌రెడ్డి, గుజవర్తి చంద్రశేఖర్‌రెడ్డి, ఎం.అంజిరెడ్డి, భీమవరపు శ్రీనివాసరెడ్డి, ఎం. శ్రీనివాసరెడ్డి, ఎస్.ఓంకారరెడ్డి తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఆలయ ప్రాంగణంలో పాల పొంగళ్లను వండిస్తున్న కమిటీ సభ్యులు

మహిళల ఆర్థికాభివృద్ధికే 'ఆసరా'

ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్)



పొదుపు సంఘాల మహిళలకు నమూనా చెక్కును అందజేసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ముదినేపల్లిరూరల్ : మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలనే ధ్యేయంతో జగనన్న ప్రభుత్వం వైఎస్సార్ ఆసరా పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. స్థానిక జెడ్పీ హైస్కూల్లో వైఎస్సార్ ఆసరా వారోత్సవాలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల నుంచి భారీ సంఖ్యలో హాజరైన మహిళలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతిగా వ్యవహరిస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలనే ధ్యేయంతో ఉన్నారన్నారు. టీడీపీ హయాంలో చంద్రబాబు చేసిన మోసంతో అనేక డ్వాక్రా సంఘాలు తీవ్రంగా నష్టపోయాయన్నారు. వీటిని సరిదిద్ది గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి జగనన్న రూ.వేల కోట్ల నిధులు కేటాయిస్తూ పొదుపు సంఘాలను అభివృద్ధి బాటలో పయనింపజేస్తున్నారన్నారు. మహిళలంతా జగనన్నకు అండగా నిలచి తిరిగి అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఎమ్మెల్యే తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి మండలంలోని డ్వాక్రా గ్రూపులకు వైఎస్సార్ ఆసరా మూడో విడతగా అందిన రూ.11,77,72,500 నమూనా చెక్కును మహిళలకు అందజేశారు. వీరంతా కృతజ్ఞతా పూర్వకంగా ముఖ్యమంత్రి జగనన్న చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో జెడ్పీటీసీ ఈడే వెంకటేశ్వరమ్మ, హౌసింగ్ క్షత్రియ కార్పొరేషన్ల డైరెక్టర్లు ఘంటా సంధ్య, నంబూరి శ్రీదేవి, సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ, వైస్ ఎంపీపీ రాచూరి రాధ, ఎంపీటీసీలు మరీదు నాగయ్య, జంపన కోటయ్య, కోటె ప్రవీణ్, గుమ్మడి వెంకటేశ్వరరావు, పేరం నాగలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, నాయకులు నిమ్మగడ్డ భిక్షాలు, కరేటి గోవిందరాజులు, శీలం రామకృష్ణ, కోమటి విష్ణు వర్ధన్, బొర్రా శేషుబాబు, జాస్తి చంటి, తహసీల్దార్ కె.శ్రీనివాస్, ఎంపీడీవో పి.మల్లీశ్వరి, వెలుగు ఏపీఎం బత్తిన సత్యనారాయణ పాల్గొన్నారు.

'స్కిల్' స్కాంపై సీబీఐ దర్యాప్తు చేయాలి

వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి నారాయణరెడ్డి



మాట్లాడుతున్న నారాయణరెడ్డి

గుడివాడ టౌన్: నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో కోట్లాది రూపాయలు సొంత ఖాతాలకు మళ్లించిన స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌పై సీబీఐతో విచారణ చేయించాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి ఎంవీ నారాయణరెడ్డి డిమాండ్ చేశారు. ఆయన వ్యక్తిగత కార్యాలయంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. అనుభవశాలి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారని నమ్మిన ఆంధ్ర ప్రజలు చంద్రబాబు నాయుడుకు అధికారం ఇస్తే తాను, తన అనుచరులు దోపిడీకి అధికారాన్ని వినియోగించి రాష్ట్ర ప్రజలను మోసం చేశారన్నారు. పేద విద్యార్థుల అభ్యున్నతికి ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్‌లో కూడా అతి నీచంగా వేల కోట్లు మింగేశారన్నారు. ఈ కుంభకోణంపై సీబీఐతో విచారణ జరిపించాలని, ప్రజలకు వీరి అవినీతి భాగోతం తెలియజేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు.

త్వరలో శివారు ప్రాంతాల అభివృద్ధి

గుడివాడటౌన్: సాధ్యమైనంత త్వరలో దనియాలపేట రోడ్ల సమస్య పరిష్కరిస్తామని వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను అన్నారు. ఆదివారం ఆయన వైఎస్సార్ సీపీ కార్యకర్తలతో దనియాలపేటలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేళ్లక్రితం అధికారంలో ఉన్న టీడీపీ నాయకులకు ఇక్కడ రోడ్లు ఎందుకు వేయలేదన్నారు. అప్పట్లో తమ పార్టీ సింబల్‌పై గెలిచిన మున్సిపల్ చైర్మన్ పట్టణాభివృద్ధి కొరకు తెలుగుదేశంలోకి ఫిరాయించానని చెప్పి ఏం అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. అప్పట్లో ఇతర జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో కోట్లాది రూపాయలు గుడివాడ పురపాలక సంఘానికి నిధులు వస్తే వాటిని తన సొంత సామాజిక వర్గానికి చెందిన ప్రాంతాల్లో రోడ్లు వెయ్యడానికి, ఇతర అభివృద్ధి పనులకు వినియోగించారే తప్ప ఈ శివారు ప్రాంతాలను పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు వారు తమ ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటన్నారు. దనియాల పేటలో రోడ్లు, ఇతర అభివృద్ధి పనుల కొరకు రూ.9 కోట్లు నిధులు మంజూరయ్యాయని ఫైనాన్స్ క్లియరెన్స్ కూడా వచ్చిందన్నారు. వెంటనే టెండర్లు పిలిచి రోడ్ల నిర్మాణం పనులు చేపడతామని అభివృద్ధి పనులు పూర్తిచేసి తిరిగి ఓట్లు అడుగుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కుర్మా రాజు, వార్డు ఇన్‌చార్జ్ మురళి, రమీజా, సునీత, అనసూయ, పాపారావు, ఎం వెంకటేశ్వరరావు, బి.వెంకటేశ్వరరావు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



స్థానికులతో చర్చిస్తున్న గొర్ల శ్రీను

మానవత విలువలు పెంచుకోవాలి

పామర్రు: రానున్న వేసవి సెలవుల్లో కెరియర్ గైడెన్స్ పుస్తకాలను చదువుకుని విద్యార్థులు వారిలో ఉన్న మానవత విలువలను పెంపొందించుకోవాలని పామర్రు మానవత కో చైర్మన్ ఐవీఎస్ మనోహరరావు అన్నారు. స్థానిక శివరామ సినీ కాంప్లెక్సులోని ఎన్టీఆర్ స్టూడియోలో మానవత సభ్యుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థద్వారా పంపిణీ చేసే పుస్తకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రానున్న వేసవిలో కూడళ్ల వద్ద చలివేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. స్థానిక వారణాసి హిందూ శ్మశాన వాటిలో శ్మశాన నిర్మాణ కమిటీ చైర్మన్ దివంగత దేవిరెడ్డి నాగిరెడ్డి ఫొటో ఏర్పాటు గురించి నిర్ణయం తీసుకున్నామన్నారు. మానవత సంస్థ కెరీయర్ గైడెన్స్ పుస్తకాలను త్వరలో అన్ని పాఠశాలలకు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మానవత రీజియన్ చైర్మన్ పీఎంఎస్ ప్రసాద్, కార్యదర్శి అరిగెల బాలుడు, కన్వీనర్ ఎన్.త్రివిక్రమ రావు, ప్రతినిధులు ఎస్.రామారావు, పి.వెంకట నారాయణ, బీ కృష్ణారెడ్డి, కె.శ్రీనివాసరావు, టీ సాయిబాబు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న 'మానవత' కో చైర్మన్ ఐవీఎస్ మనోహరరావు

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పామర్రు: 2023–24 విద్యా సంవత్సరానికి 5వ తరగతి, ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నామని పామర్రు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులం ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసరావు ఆదివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేస్తామన్నారు. ప్రస్తుతం 4వ తరగతి చదువున్న విద్యార్థులకు 5వ తరగతికి, పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈనెల 31వ తేదీ వరకు గడువు పొడిగించారని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఏప్రిల్ 24న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఐదో తరగతి ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 నిమిషాల వరకు ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామన్నారు. ప్రవేశ పరీక్షను పామర్రు మండలం నల్లకుంట గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులంలో నిర్వహిస్తామన్నారు. ఈ పాఠశాలలో ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఉచితంగా నమోదు చేస్తామని తెలిపారు.

నేడు ఆసరా చెక్కుల పంపిణీ

గుడివాడటౌన్ : డ్వాక్రా మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైఎస్సార్ ఆసరా మూడో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో సాయంత్రం 3 గంటలకు స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట జరిగే ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) పాల్గొంటారని ఆయన తెలిపారు. పొదుపు సంఘాల అక్కాచెల్లెమ్మలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చెయ్యాలని ఆయన కోరారు.